

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం: మంత్రి నారాయణ



**నెల్లూరుడిసెంబర్ 22 ప్రభాతవార్త-వైద్యం** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని మంత్రి నారాయణ అన్నారు. 23వ తేదీ మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 3,10,39,48 డివిజన్లో అధికారుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఆయా డివిజన్ లలోని టీడీపీ నేతలు, కో ఆర్డినేటర్లు, సచివాలయ ఉద్యోగులు హాజరు అవ్వాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలున్నా ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కారం మార్గం చూపిస్తామన్నారు.. నెల్లూరు నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మంత్రి నారాయణ కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 5067 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.916 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎస్ఎఫ్సికి 100, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.161 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**- ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న ప్రతి రూపాయి కూడా ప్రజలకు చేరాలి**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవా** కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను జిల్లాకు మంజూరు చేస్తుందన్న కలెక్టర్, ఆ నిధులను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అన్ని శాఖల అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న ప్రతి రూపాయి కూడా ప్రజలకు చేరడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, సమగ్ర శిక్ష, జల్ జీవన్ మిషన్, పీఎం శ్రీ పాఠశాలలు, స్వచ్ఛ భారత్ మిషన్, ఐసిడిఎస్ సంక్షేమ పథకాలు, పీఎం కృషి వికాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఉపాధి హామీ పథకం, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన మొదలైన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, జిల్లాలో ఆయా పథకాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిఎఫ్ఓ మహబూబ్ బాషా, సిపిఓ నరసింహా రావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఈఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష పివో వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి గంగాభవాని, హౌసింగ్ పీడీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సమస్యల పరిష్కారం

**- పరిష్కార వేదికకు 400 అర్జీలు**

**- నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్ల**





**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్రెడ్డి, డిపిఓ వసుమతి, డ్వామా పిడి గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించ లేక పోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్.ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

### రాపురు నెల్లూరు జిల్లాలోనే ఉంచాలి

రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలను కోరుతూ రాపూరు మండల టీడీపీ కార్యదర్శి అశోకరెడ్డి, సురేష్, సయ్యద్ అనే వారు కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాపూరు ను తిరుపతి జిల్లాలో కలిపితే వందలాది కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందన్నారు. నెల్లూరు జిల్లాలో ఉంటే దగ్గరగా ఉంటుందని తెలిపారు.

### వికాలంగుల శాతం ఆధారంగా పింఛన్లు ఇవ్వండి

వికలాంగుల శాతం ఆధారంగా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ నెల్లూరు బాలాజీనగర్కు చెందిన నాగలక్ష్మి, టీపీ గూడూరుకు చెందిన సుధీర్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వికలాంగత వున్నా తగ్గించేశారన్నారు. వికలాంగత ఆధారంగా పింఛన్లు ఇవ్వాలని కోరారు. కొందరు సంచపల్లిన దివ్యాంగులు ఉన్నారని, వారికి కూడా లాగ తగ్గించి రాయటం వలన పించను తగ్గించి ఇస్తున్నారన్నారు. నిజంగా మంచం పట్టిన దివ్యాంగులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు ఇవ్వాలని కోరారు.

### ప్రభుత్వం భూమిని పట్టా భూమిగా మార్చాలని

కలిగిరి మండలంలోని గుడ్డదోన గ్రామంలో సర్వే నం 102,104లోని ప్రభుత్వ భూమిని వైసీపీ నాయకులు కొందరు వర్షభూమిగా మార్చారని ఆరోపిస్తూ గుడ్లదొన గ్రామానికి శ్రీదేవి ఆరోపిస్తూ కలెక్టరు. వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆ నాయకులు కొత్తపాలెంకు చెందిన వై సీపీ నాయకులని పేర్కొన్నారు.

### రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

ముత్తుకూరు నుంచి మామిడి పూడికి వెళ్లి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ముత్తకూరు ఆవాజ్ కమిటీ కార్యదర్శి రషీద్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ త్తుకూరు నుంచి మామిడిపూడికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉందన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణం ప్రమాదరకం ఉండని దానికి వెంటనే, మరమ్మత్తులు చేయించాలని కోరారు.

## కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే



**వింజమూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త** రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీకార్యకర్తలకు 5జీ సెల్ఫోన్లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5 జీ మొబైల్ ఫోన్లను పంపిణీ కేవలం కార్యకర్తకు ఒక సౌకర్యం మాత్రమే కాదని, ఇది అంగన్వాడీ వ్యవస్థలో, సాంకేతిక విప్లవానికి నాందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్లు అంగన్వాడీ అక్కచెల్లెమ్మల విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న బాధలను గుర్తించి 5 జీ ఎదుర్కొంటున్న ఫోన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 5 జీ ఫోన్లు మారుమూల ప్రాంతాల్లో కూడా ఇంటర్నెట్ సేవలను మెరుగుపరుచుకోవడానికి, ఈ ఫోన్లు తోడ్పడతాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ విధులను మరింత సులభతరం చేయడానికి గర్భిణీలు, బాలింతలు, పిల్లల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడానికి ఈ సాంకేతిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోషణ టెక్ యాప్లో డేటా ఎంట్రీని వేగంగా ఖచ్చితంగా పూర్తి స్థాయిలో ఈ స్థాయిలో సెల్ ఫోన్లు ఉపయోగపడతాయన్నారు. దాంతో వేగంగా సమర్ధవంతంగా అంగన్వాడీ సేవలు ప్రజలకు అందించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. గతంలో పంపిణీ చేసిన 4జీ ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధిగమించి గర్భిణీలు, బాలింతలు పిల్లలకు సేవలు మరింత వేగంగా సమర్థవంతంగా అందించడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీవెస్ ప్రాజెక్టు సీడీపీవో పద్మజాకుమారి, అడిషనల్ సీడీపీవో శర్మిష్టా, ఉదయగిరి సీడీపీవో పుణ్యవతి, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ అంబడి ఈశ్వర్రెడ్డి, జనసేన మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, వింజమూరు సర్పంచ్ నల్లగొండ సుజనా, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గణపం సుదర్శన్రెడ్డి, సీనియర్ నాయకుడు గువ్వల కృష్ణారెడ్డి, మంచాల శ్రీనివాస నాయుడు, నాయకులు పాములపాటి మాల్యాద్రి, వింజమూరు పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, ఏగినేని శ్రీనివాస నాయుడు, ఎస్కే మహబూబ్ భాషా, తిరుపతి, ఆచారి, ప్రసాద్, ఆనంద్, బోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటోళ్ల జనబాట పోస్టర్లు, యాప్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శుక్ల

**వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఏపీఎస్పీడీసీఎల్ వినూత్న కార్యక్రమం**



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్లోని తిక్కన భవన్లో జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ హిమాన్షు శుక్ల, ఐఏఎస్ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన కరెంటోళ్ళ జనబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు మరియు యాప్ను అధికారికంగా ఆవిష్కరించారు.

### గ్రామాలు, పట్టణాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలు

వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాలు, పట్టణ వార్డుల్లో పర్యటించి వినియోగదారులతో మమేకమవుతారు.

### ప్రతి మంగళవారం, శుక్రవారం జనబాట కార్యక్రమం

భాగంగా ప్రతి మంగళవారం మరియు శుక్రవారం క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటనలు నిర్వహిస్తారు.

### 11 కేవీ, ఎల్టీ, వ్యవసాయ లైన్ల సమగ్ర తనిఖీ

11 కేవీ, ఎల్టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించి చెట్ల కొమ్మల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, వేలాడుతున్న తీగల సరిచేత వంటి భద్రతా చర్యలు చేపడతారు.

### నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యం

క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు ద్వారా వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ నష్టాలను అరికట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అధికారులు తెలిపారు. విద్యుత్ భద్రత దృష్ట వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలు గుర్తింపు మరియు మార్పు చేయడం క్రిందకు వేలాడుతున్న తీగలు, వాలిపోయిన స్తంభాలు, ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తులు పెంచాలని లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం.

### పునరుత్పాదక శక్తి, స్మార్ట్ మీటర్లపై అవగాహన

గ్రూప్ ఆఫ్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్ మీటర్లపై వినియోగదారులకు అవగాహన కల్పించడం మరియు స్మార్ట్ మీటర్లు పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం

### డయల్ యువర్ సీఎండీ, డయల్ యువర్ ఎస్.ఈ ద్వారా వేగవంతమైన పరిష్కారాలు

ప్రతి సోమవారం తిరుపతిలో నిర్వహిస్తున్న డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం, అలాగే జిల్లాలో ప్రతి సోమవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరం విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు విద్యుత్ శాఖకు పూర్తి సహకారం అందించాలి. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాల చంద్ర, శ్రీధర్, లక్ష్మి నారాయణ, పరందామయ్య, బెనర్జీ, భాను నాయక్, డిఈఈ మునీంద్ర, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గంగవరంలో గ్రామసభ



**కోవూరు, డిసెంబరు 22ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇతర సమస్యల శాశ్వత పరిష్కారం కోఒరకు డిసెంబర్ నెలలో ఒక గ్రామం నాలుగు పర్యాయాలు సందర్శించాలని ఆదేశాలు ఇచ్చారని, ఈ మేరకు మంగళవారం కోవూరు మండలం గంగవరం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో తొలి విడతగా గంగవరం గ్రామం ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఆ గ్రామంలో ఉన్న రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సంబంధిత రైతుల ద్వారా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు గానూ గ్రామంలో ఉన్న రైతులు రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తులతో గ్రామసభకు వస్తే వాటిని పరిశీలించి తగు పరిష్కారం చూపుతామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 14 వరోజుకు చేరిస కలువాయి సేవ్ రిలే నిరాహారదీక్ష



**కలువాయి డిసెంబర్ 22 ప్రభాతవార్త** కలువాయి మండలాన్ని ఆత్మకూరు డివిజన్ పరిధి నుండి గూడూరు డివిజన్ పరిధిలోని తిరుపతి జిల్లాకు మార్చేందుకు వచ్చిన ప్రతి పాదనను మండల వాసులు వ్యతిరేఖస్తు జెఎసి ఆద్వర్యంలో 14 వ రోజు సోమవారం రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. ప్రభుత్వం మండల ప్రాంత ప్రజల అభిప్రాయాల మేరకు స్పందించి అన్ని వర్గాల వరకు సానుకూలంగా ఉండేందుకు దగ్గరలో ఉండే నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని యదావిధిగా కొనసాగేలా చర్యలుచేపట్టాలని ఈ సందర్భంగా నిరసన కారులు మరోసారి నినాదాలతో తెలియజేశారు. రిలే నిరాహార దీక్షలు ఉన్న నిరసన కారులకు అన్ని వర్గాల వారు సంఘీ భావం తెలిపారు.

## ప్రభుత్వం ఉన్న సమస్యను పరిష్కరించడం మాని లేని సమస్యను సృష్టిస్తోంది





**కలువాయి డిసెంబర్ 22 ప్రభాతవార్త** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఉన్న సమస్యను పరిష్కరించడం మాని లేని సమస్యలను సృష్టించి ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితులను తీసుకొని వస్తుందని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేఖిస్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం కలువాయిలో చేపట్టిన సేవ్ కలువాయి, తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో పెద్దఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆద్వర్యంలో కలువాయి జడ్పిటిసి బులగాకుల అనీల్కుమార్రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పార్టీశ్రేణులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకాణి గోవర్ధన్రెడ్డితోపాటు జడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతు తరతరాలుగా నెల్లూరు జిల్లాతో అనుబంధ సంబందాలుగా ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో మారుస్తు వచ్చిన గజిట్ ప్రజలకు తీవ్ర అభ్యంతరంగా ఉందని కలువాయి మండలం తిరుపతి జిల్లాలో కలిస్తే స్థానిక ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ఈ విషయం పై ప్రజలకు అన్యాయం జరుగుతున్నా కూటమి పార్టీ నేతలు మౌనం వహిస్తున్నారని ఎద్దేవ చేశారు. ప్రజలు వ్యతిరేఖిస్తున్న పట్టించుకోకుండా చంద్రబాబు సొంత పార్టీ నేతలకు నోరు మెదపకూడదని ఆదేశాలు ఇచ్చారని మొండిగా వ్యవహారించి కలువాయిని తిరుపతి జిల్లాలో కలిపితే పోలీసు తూటాలకు సైతం ఎదురు వెళ్ళి కలువాయి మండల ప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా పోరాటం చేస్తామని ఆగ్రహాం వ్యక్తం చేశారు. అదే విధంగా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతామని చంద్రబాబు ఎన్నికలలో ప్రజలకు పదేపదే హామిఇచ్చారు. అది ఏమైందని ఎద్దేవ చేశారు. ఎన్నికల తరువాత నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపేందుకు మండలంలోని ప్రజల ఎటువంటి అభిప్రాయం లేకుండా నిర్ణయం తీసుకోవడం ఏమిటని ఆయన అన్నారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలు తిరుపతి జిల్లాలో కలిస్తే భవిష్యత్తులో కండలేరు, సోమశిల లాంటి ప్రధాన జలాశాయాల నీటి వాడకం పై సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం జలాశయం నీటిపై రాష్ట్ర ప్రజలకు జరిగిన అన్యాయం నేడు జిల్లా ప్రజలకు జరగబోతుందని స్పష్టం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గానికి కూడా సాగునీరు అందించడంలో కలువాయి మండలం ప్రధాన పాత్ర పోషిస్తుందని సోమశిల జలాశయం నుండి కండలేరు జలాశయానికి, అదే విధంగా పొదలకూరు దక్షణ కాలువకు నీరు రావాలంటే కలువాయి మండలం ద్వారానే అందుతుందని పేర్కున్నారు. నెల్లూరు జిల్లాలోని పొదలకూరు ప్రాంత రైతుల భూములు కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలో విస్తరించి ఉన్నాయని చంద్రబాబు ప్రభుత్వం రైతులు గురించి పట్టించుకోకుండా రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రైతులకు రేషన్కార్డులు మాదిరిగా యూరియా కార్డులు పంపీణిన చేయడం ఎంత వరకు సమంజిసమని అన్నారు. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పోరాటం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నెల్లూరు జిల్లాను ఆనాడు నామకరణం చేసిన వైఎస్ రాజశేఖర్రెడ్డి కే దక్కుతుందని అన్నారు.ప్రభుత్వం మొండిగా వ్యవహారించి కలువాయిని తిరుపతి జిల్లాలో కలిపితే జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రామ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలోకలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగేలా పూర్తి అండదండలు మండల ప్రజలకు అందిస్తామని అన్నారు.

### రాంకుమార్ రెడ్డి మాట్లాడుతు

జిల్లాల పునర్వభజన చేసే సమయంలో నియోజకర్గ పరిధిలోని సైదాపురం,రాపూరు మండలాలను గూడూరు డివిజన్లో ఉంచాలనిగతంలో నిర్ణయాలు తీసుకున్నా ప్రజలు అభిప్రాయ పడ్డా గతంలో ఎమ్మెల్యేగా వున్న వ్యక్తి రాస్తారోకులు సైతం చేయించినట్లు ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం జిల్లా మంత్రిగా ఉన్న ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కలువాయి మండలాన్ని ప్రజా సేకరణ మేరకు నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని ఆయన సూచించారు. లేని పక్షంలో మండల ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆందోళనను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పార్టీలు ఏదైనా అజెండా ఒక్కటే కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో ఉంచాలని ఆయన సూచించారు. ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, పలు గ్రామల సర్పంచ్లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## తెగుళ్ళ భారి నుండి మినుము పంటను కాపాడుకోవాలి

– కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ కుమార్ నాయక్



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన శాకియా దశలో ఉన్న మినుము పంటను వివిధ రకాల తెగుళ్ల ఆశించి పంట నష్టాన్ని కలుగచేయడానికి అనుకూలంగా ఉంది. అన్ని రకాల మినుములో బూడిద తెగులు, ఆకు మచ్చ తెగుళ్ల, ఎండు తెగుళ్లతో పాటు వైరస్ తెగుళ్లను కూడా గమని ంచడం జరుగుతుంది. కావున లక్షణాలను బట్టి తెగుళ్లను గుర్తించి తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ తెలియజేస్తున్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో, మినుము పంట నాశించే తెగుళ్లపై తగు సూచనలు చేశారు.

**బూడిద తెగులు:** ఈ తెగులు విత్తిన 30-35 రోజుల తర్వాత గాలిలో తమ ఎక్కువగా ఉన్నప్పుడు, ముదురు ఆకులపై, బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా కనపడి, అవి క్రమేణా పెద్దవై ఆకులపైన, క్రింది భాగాలకు, కొమ్మలు, కాయలకు వ్యాపిస్తుంది. రబీ కాలంలో ఈ తెగులు వ్యాప్తి, ఉధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు లీటరు నీటికి 1 గ్రాము కార్బండెజిమ్ లేదా 1 గ్రాము థయోఫానేట్ మిథైల్ లేదా 1మి.లీ కెరాథేన్ లేదా 2 మి.లీ హెక్సా కొనజోల్ లేదా ప్రొపికొనజోల్ 1.0 మి.లీ లేదా మైక్రోబుటానిల్ 1.0 గ్రా లేదా డైఫెన్కొనజోల్ 1.0మి.లీ కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు మందులు మార్చి పిచికారి చేస్తే ఈ తెగుళ్ళ భారం నుంచి పంటను కాపాడుకోవచ్చు.

**సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు :** ఈ తెగులు సోకిన ఆకులపై గోదుమ రంగు గుండ్రని చిన్న చిన్న మచ్చలు కనిపించి అనుకూల వాతావరణ పరిస్థితుల్లో ఈ మచ్చలు పెద్దవై అంచులు ముదురు గోదుమ రంగులోను, మధ్యలో తెల్లగా ఉంటాయి. ఆకులు ఎండి రాలిపోతాయి. దీని వలన కాయల్లో గింజలు సరిగా నిండవు. దీని నివారణకు లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సా కొనజోల్ లేదా 1.0మి.లీ ప్రొపికొనజోల్ లేదా 1గ్రామ కార్బండెజిమ్ లేదా 1 గ్రా థయోఫానేట్ మిథైల్లను కలిపి వాడటం ద్వారా ఆకుమచ్చ తెగులుతో పాటు బూడిద తెగులును కూడా నివారించవచ్చు.

**ఎండు తెగులు(విల్ట్):** ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి, పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు, భూమిలో ఉన్న శిలీంద్రం ద్వారా వ్యాపిస్తుంది. కనుక పైరుపై మందులను వాడి నివారించుట లాభసాటి కాదు. ఒకే పైరు సంవత్సరాల తరబడి ఒకే పొలంలో వేయడంతో ఇలాంటి తెగుళ్ల ఆశిస్తాయి. పొలంలో నీరు నిల్వకుండా చూడాలి. ఎండాకాలంలో లోతుదుక్కి చేయుట వలన భూమిలోని శిలీంద్ర బీజాలు నశించిపోతాయి. పైరు విత్తుకొనే ముందు తప్పనిసరిగా కిలో విత్తనానికి 3 గ్రాములు కార్బండెజిమ్ లేదామాంకోజెబ్ పట్టించి విత్తుకోవాలి. 80 కిలోల చీకిన పశువుల ఎరువు+20 కిలోల వేప పిండిలలో అభివృద్ధి పరచిన 2 కిలోల ట్రైకోడెర్మా విరిడె జీవ శిలీంద్రాన్ని ఎకరాకి విత్తే సమయంలో భూమిలో కలియదున్నుకోవాలి.

**వైరస్ తెగుళ్లు :** మినుము పంటను మూడు రకాల వైరస్ తెగుళ్ల ఆశించి అధిక నష్టాన్ని కలుగజేస్తున్నాయి. ఈ వైరస్ తెగుళ్ళకు రసం పీల్చే పురుగులు వాహకాలుగా ఉంటూ పంట అంతటా వ్యాపించేస్తాయి. పల్లాకు తెగులుకు తెల్లదోమ, ముద్ద కుళ్ళు తెగులుకు తామర పురుగు, బొబ్బర తెగులుకు పేనుబంక వాహకాలుగా ఉంటూ, వైరస్‌ను వ్యాపించేస్తున్నాయి. కావున వైరస్ తెగుళ్ళ యాజమాన్యం కొరకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు .

## మొగిలిచర్ల హెచ్ఎంకు అవార్డు ప్రధానం

**లింగసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ వరంగల్ జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయిలో ఫొటో పోటీలు నిర్వహించారు. దీనిలో అరువందలకు పైగా ఎంట్రీలు రావడం జరిగింది. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సూర్య ప్రకాష్‌రావు లంబాడీల జీవన శైలి పై తీసిన చిత్రానికి లేట్ శ్రీ బిట్లా నారాయణ మెమోరియల్ అవార్డు బంగారు పతకాన్ని తేదీ 21/12/25 సాయంత్రం హనుమకొండ కాలేజీ కళాక్షేత్రంలో నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలలో బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు, వారిని అభినందించడం జరిగింది.

## సెకండ్ డిస్ట్రిక్ట్ తైక్వాండో పోటీల్లో సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల సత్తా



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని పేడూరు సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి సెకండ్ డిస్ట్రిక్ట్ తైక్వాండో కాంపిటీషన్‌లో ప్రతిభను చాటారు. ఆదివారం నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ తైక్వాండో అకాడమీలో జరిగిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచి విశేషంగా ఆకట్టుకున్నారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 120 మంది చిన్నారులు పాల్గొనగా, సింహపురి ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి 6 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మినీ సబ్ జూనియర్, సబ్ జూనియర్, క్యాడెట్ కేటగిరీల్లో పోటీపడి 1 గోల్డ్, 1 సిల్వర్, 4 బ్రాంజ్ మెడల్స్‌తో పాటు మొత్తం 6 పతకాలను విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విజేతలైన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. అలాగే తైక్వాండో కోచ్, నెల్లూరు డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ విజయానికి పాఠశాల యాజమాన్యం అందించిన సహకారం మరువలేనిదని కోచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉపాధి హామీ పథకం రద్దు చేయడం అన్యాయం



**బిట్రగుంట డిసెంబర్22 ప్రభాతవార్త :** ఉపాది హామీ పథకం అవినీతి మయం అవుతుందని రద్దు చేయడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవె న్స్‌డే సందర్భంగా బోగోలు తహశీల్దార్ కారా ్యలయం ముందు దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీ ల్దార్ శ్రీనివాసులురెడ్డికి వినతి పత్రం సమ ర్పించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం బడుగు వర్గాలకు వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామాలలో స్థానికంగా ఉండే పనులు అప్పగించి కూలీగా సుమారు 250రూపాయిలు ఇవ్వడం సంతోషించ దగ్గ విషయం అయినప్పటికి నరేంద్రమోది చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఆపథకాన్ని రద్దు చేసి పథకంఅవినీతి పరులమయం అయిందని కోట్ల రూపాయిలు అధికారులు మింగివేస్తున్నారని 20మంది కూలీలను పెట్టి వందమ ందికిహాజరు వే స్తున్నారని తెలిపారు. బస్సుల్లో తిరిగేవారు ఈరోజు ఇన్నావో కారుల్లో తిరుగుతున్నారని తెలిపారు. ఈపథకం లేకపోతే పేదలు ఆకలి చావులకు గురవుతారని తెలిపారు. అవినీతి పరులను శిక్షి ంచాలే కాని ఈ పథకాన్ని రద్దు చేస్తామనడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంఅవినీతి ఉద్యోగులను తొలగించాలని, ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అవినీతిరహితంగా తయారు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరి మోహన్‌రావు, ప్రసాద్, నూనె వెంకయ్య, శ్రీనివాసులు దుగ్గిరాల పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నలంద స్కూల్ సైన్స్‌ఫేర్ కార్యక్రమం



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కావలి పట్టణం గాయత్రి నగర్‌లోని నలంద హైస్కూల్ నందు సోమవారం నిర్వహించిన సైన్స్‌ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సైన్స్‌పేర్‌ను సోమవారం ప్రారంభించి విద్యార్థులు ఏర్పాటుచేసిన పలు శాస్త్రీయ నమూనాలను ఉపాధ్యాయులతో కలసి పరిశీలించారు. ప్రతి ప్రాజెకుట వెనుక ఉన్న ఆలోచన, శాస్త్రీయ దృక్పదాన్ని తెలుసుకుటూ విద్యార్థులను అభినందిచి మాట్లాడారు.ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, అలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిశోదకులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల అధినేత ఎండి.మజహర్, డైరెక్టర్లు ఎండి వసీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 25న భగవద్గీత శ్లోక పోటీలు

**నెల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త – వైద్యం :** భగవద్గీత శ్లోక పోటీలు ఈనెల 25న గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరిపి అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామని సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు నెల్లూరు టౌన్ హాల్లో జరుగుతాయని, పలు ప్రాంతాల నుండి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేయుదురని పేర్కొన్నారు. కావున ఆధ్యాత్మిక చింతనా పరులు, నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు. పూర్తి వివరాలకు 7893847709 నెంబరుకు సంప్రదించాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నెల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త –వైద్యం :** ఈనెల 23న 33/11 కేవీ తెలుగు గంగ సబ్ స్టేషన్ నందు 11 కేవీ సంజయ్ గాంధీ నగర్‌ఫీడర్ నందు రోడ్డు వైడెనింగ్ పనుల కారణంగా పోల్స్, ట్రాన్స్ ఫార్మర్స్ ఒక ప్లేస్ నుండి మరియొక ప్లేస్‌కు మార్పు పనుల నిమిత్తం సంజయ్ గాంధీ నగర్, గాంధీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలి యజేశారు.

## వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు



**వెంకటాచలం డిసెంబర్ 22 ప్రభాతవార్త :** వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో జాతీయస్థాయి గుర్తింపు లభిం చిందని వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు జాతీయ సామాజిక ఆరోగ్య కేంద్రాలకు గాను వెం కటాచలానికి కేంద్రానికి జాతీయ గుర్తిం పు లభిం చింది.84.29% శాతంతో వెంకటా చలం కేంద్రం క్వాలిటీ సర్టిఫికెట్ అందింది. నేషనల్ హెల్త్ మిషన్ ఏపీ డైరెక్టర్ నేషనల్ హెల్త్ రిపోర్ట్ సిస్టం రిసోర్స్ సెంటర్.

## రామానుజన్ స్పూర్తితో గణితంలో రాణించాలి



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** బుజబుజ నెల్లూరులోని శేషు స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని "మ్యాథ్స్ ఫీస్టా–2025" కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి , స్కూల్ కరస్పాండెంట్ శేషు గారితో కలిసి ప్రారంభి ంచారు.ఈ సందర్భ ంగా చిన్నారులు ప్రదర్శించిన 300కు పైగా గణిత శాస్త్ర నమూనాలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మకత, గణితంపై అవగాహన స్పష్టంగా ప్రతిబింబించిందని అతిథులు ప్రశంసించారు.కార్యక్రమంలో మాట్లాడిన కార్పొరేటర్ నరసింహగిరి , ఇటువంటి ప్రదర్శనల వల్ల పిల్లల్లో గణితశాస్త్రంపై ఆసక్తి పెరిగి, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తి మెరుగవుతుందని తెలిపారు. భవిష్యత్‌లో ఇటువంటి విద్యా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ, మహానుభావుడు శ్రీనివాస్ రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలని, కష్టపడి అభ్యసిస్తే గణితం సులభంగా మారుతుందని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన గణిత క్విజ్ పోటీల్లో ఆర్యభట్ట టీం విజేతగా నిలిచింది. జశ్వంత్ సార్, శశికళా మేడం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏపీని 'అత్యాచార ఆంధ్రప్రదేశ్'గా మార్చారు



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కాకాణి పూజిఆంధ్రప్రదేశ్‌ను 'అత్యాచార ఆంధ్రప్రదేశ్'గా మార్చారని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 నెలల కూటమి పాలనలో మహిళలకు కనీస భద్రత కూడా లేకుండా పోయిందని ఆమె మండిపడ్డారు. నెల్లూరులోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీ ణించాయని ఆరోపించారు.ప్రతి రోజు, ప్రతి ఊరిలో మహిళలపై అఘాయి త్యాలు జరుగుతున్నాయన్న విషయం పత్రికలే చెబుతున్నాయన్నారు. చావు లేదన్న ఊరు లేదన్నట్లుగా మహిళలపై నేరాలు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వానికి శాంతిభద్రతలపై ఏమాత్రం పట్టింపు లేదని ఆమె విమర్శించారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం పనిచేయాల్సిన బదులు ప్రతిపక్షాన్ని అణిచివేయడానికి ఉపయోగపడుతున్నారని ధ్వజమెత్తారు.వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, మహిళా పోలీసుల వ్యవస్థ అప్పట్లో సమర్థంగా పనిచేసిందన్నారు. ఐదు నిమిషాల్లోనే పోలీసు స్పందన ఉండేదని, కానీ ఈరోజు దిశ యాప్ ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల భద్రతపై పూర్తిగా నిర్లక్ష ్యం వహించిందని ఆరోపించారు.మంగళగిరిలో 13 ఏళ్ల బాలికపై జరిగిన ఘోర అత్యాచార ఘటనను ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి కుమారుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటన జరగడం రాష్ట్ర పరిస్థితికి నిదర్శనమన్నారు. ఘటన జరిగి నాలుగు రోజుల తర్వాత బయటపడటం, బాధితురాలు తప్పించుకున్న తర్వాత మాత్రమే పోలీసులు స్పందించడం అత్యంత దారుణమని విమర్శించారు. కేసులు నమోదు చేయడం మాత్రమే కాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత కాదా అని ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు మాటలకు పరిమితమైన ముఖ్యమంత్రి అని, చేతల్లో మహిళా భద్రత పూర్తిగా శూన్యమని కాకాణి పూజిత ఆరోపించారు. నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డైలాగులు చెబుతారే తప్ప, వాస్తవంగా మహిళల రక్షణ కోసం తీసుకున్న చర్యలు కనిపించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు అంటే కల్తీ మద్యం, గంజాయి, బెల్ట్‌షాపులేనని విమర్శించారు.ఎన్నికల ముందు మహిళల రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు మహిళలకు సంబంధించిన ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందన ఉండేదని, ఆ వ్యవస్థను కూల్చిన తర్వాతే అఘాయిత్యాలు పెరిగాయని చెప్పారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాసిన లేఖే నిదర్శనమన్నారు. ఏపీలో ఎమర్జెన్సీ కాల్ రెస్పాన్స్ టైం 25.5 నిమిషాలకు చేరిందని కేంద్రం హెచ్చరించిందని గుర్తు చేశారు. నిమిషాల్లో స్పందించాల్సిన సేవలు అరగంట తర్వాత వస్తే ప్రజల ప్రాణాలు ఎలా కాపాడతారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వ పాలనలో అక్రమ కేసులు, వేధింపులు నిత్యకృత్యంగా మారాయని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేయడానికే పోలీసులు ఉపయోగపడుతున్నారని ఆరోపించారు. సీఎం పదవి సీఈవో కుర్చీ కాదని, రాష్ట్రాన్ని ప్రైవేటీకరణ పేరుతో అమ్మే ఆలోచన చంద్రబాబు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.మహిళలపై అత్యాచారాల్లో ఏపీ రెండో స్థానంలో నిలవడం కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని ఎద్దేవా చేశారు. మహిళలకే కాదు, పురుషులకైనా భద్రత లేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. కక్షసాధింపులు పక్కనబెట్టి ప్రజలకు కనీస రక్షణ కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కాకాణి పూజిత డిమాండ్ చేశారు.

## నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడం దారుణం



**సీతారామపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకు నూతన పెన్షన్లను మంజూరు చేయకపోవడంపై నిరుపేదలపై కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని సీతారామపురం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి అన్నారు.సోమవారం స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సంద ర్భంగా మండలంలోని పలుశాఖ అధికారులు వారి పరిధిలో జరిగిన పనులను వివరించారు.అనంతరం ఎంపిపి మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా అధికారులందరు ప్రజలకు సేవ చేయాలని గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని ఆదేశించారు.బోర్ల రిపేరు వెంటనే చేయించి ప్రజలకు త్రాగునీరు అందించాలన్నారు.ఉపాధీ హామి పనులు ప్రతి ఒక్కరికి కల్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవా లన్నారు .వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు.ముందస్తుగా మండల ప్రజలకు క్రిసమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## పరీక్షలంటే బెరుకుతనాన్ని వదిలివేయాలి



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** పదవ తరగతి విద్యార్థులు రానున్న పరీక్షల్లో బెరుకుతనాన్ని పూర్తిస్థాయిలో వదిలివేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు వెలిశెట్టి నారాయణరావు అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, పరీక్షలంటే బెరుకుతనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకుని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా చదువు పట్ల ఆసక్తి అభిరుచి పెంపొందించుకున్నప్పుడే చక్కని ఏకాగ్రత ద్వారా అద్భుత విజయాలు వారి సొంతమవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి విద్యార్థులు ఈ మూడు నెలల పాటు తమ ఆలోచయనలను శ్రద్ధను కేవలం చదువుపైనే కేంద్రీకరించాలన్నారు. అదేవిధంగా పరీక్షల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన చేసుకునేందుకే ప్రభుత్వం ఈ వంద రోజుల ప్రణాళికను రూపొందించిందని దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి పలు సూచనలు చేశారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు వెలిశెట్టి నారాయణరావును శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## క్రీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణి



**బుచ్చి డిసెంబర్ 22 ప్రభాతవార్త:** క్రీమ్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో ఆషాదీప్ అనాథ శరణాలయంలో డైరక్టర్ ఇజ్రాయిల్ ప్లేట్లు, బ్రెడ్‌లను పంపిణి చేశారు. క్రిస్మస్ సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తమ సంస్థ తరపున ప్రతి సంవత్సరం ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తల శేషాద్రి,ఆయమ్మ, తదితరులు పాల్గోన్నారు. ఇజ్రాయిల్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## రేమా రివైవల్ చర్చ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు
## ముఖ్యఅతిథిగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్‌లో రేమా రివైవల్ చర్చ్‌లో పాస్టర్ పాల్ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరై క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, సెమీ క్రిస్మస్ వేడుకల్లో తనను భాగస్వామిని చేసినందుకు చర్చ్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో క్రైస్తవ సమాజానికి ఏ అవసరం ఉన్నా ఎమ్మెల్యే కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్ని మతాల మధ్య ఐక్యత, సోదరభావం ఉండాలన్నదే టీడీపీ లక్ష ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహాగిరి, 23వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మేకల మధు, టీడీపీ నాయకులు పాతపాటి పుల్లా రెడ్డి, పాయూరు సుధాకర్ రెడ్డి, సికారి భాస్కర్ తదితరులు పాల్గొని వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు.

## ప్రతి విద్యార్థి సమయపాలన పాటించాలి



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి సమయపాలన పాటించిన గురువులు చెప్పిన అంశాలను పూరి ్తస్థాయిలో ఆకళింపు చేసుకోవాలని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ వంద రోజుల ప్రణాళికను పారదర్శకంగా అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వంద రోజుల ప్రణాళికలో ప్రతి రోజూ పరీక్షలు రాసిన తర్వాత అందులో ఏమైనా తప్పు ఒప్పులు గుర్తిస్తే వాటిపై ఆ విద్యార్థికి అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకో వాలన్నారు. పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాన్ని ఒకటికి రెండు సార్లు చదివి అవగాహన చేసుకున్న తర్వాతనే జవాబులు రాసే ప్రక్రియకు విద్యార్థులు ఉపక్రమించాలన్నారు. దృష్టి సారిస్తే ఫలితాలు వస్తాయని విద్యా ర్థులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, ఉపా ధ్యాయులు ఉన్నారు.

## రామానుజన్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** గణిత మేధావి ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త రామానుజన్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో సోమవారం రామానుజన్ జయంతిని పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడతూ రామానుజన్ భారతీయ గణిత శాస్త్రానికి అమూల్యమైన సేవలు చేశారన్నారు. గణితంలో రామానుజన్ ప్రతిభకు, నైపుణ్యానికి విదేశాలకు చెందిన గణిత శాస్త్రవేత్తలు సైతం ఆశ్చర్యచకితులయ్యా రన్నారు. భారతదేశం అనేక శతాబ్దాలుగా గణిత శాస్త్రానికి పుట్టినిల్లు అన్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశా లలో చిన్నారులు ప్రదర్శించిన పలు గణిత ప్రదర్శనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై. కోటయ్య, బాలసుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, ఉపాధ్యా యులు ఉన్నారు.

## గణిత మేధావి రామానుజన్ జీవితం ఆదర్శం



**కోవూరు,డిసెంబరు 22ప్రభాతవార్త :** అంర్జాతీయ స్థాయిలో భారతీయ గణితానికి గుర్తింపు గౌరవాన్ని తెచ్చిన గణిత మేధా వి రామానుజన్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కళా శాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు తెలిపారు. కోవూరు మం డలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశా లలోశుక్రవారం ప్రముఖ భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 129వ జయంతి వేడుకలు పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నంచే రామానుజన్ తన అసమాన గణిత శాస్త్ర పాండిత్యంతో ప్రపంచ మేధావులను సైతం ఆశ్చర్య చకితులను చేశారన్నారు. రేఖా గణితం, ఆల్జీబ్రా, కలనగణితం, గణిత శాస్త్ర శాఖలలో రామానుజన్ విస్తృతమైన పరిశోధనలు చేసి అసంఖ్యాకమైన గణిత సూత్రాలను, సిద్ధాంతాలను ప్రతిపాదించారన్నారు. ఆయన ప్రతిపాదించిన ఆవిష్కరణాత్మక సిద్ధాంతాలు నేటికీ ప్రపంచ వ్యాప్తంగా గణిత శాస్త్రజ్ఞులను ఉత్తేజపరుస్తున్నాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రవణ్‌కుమార్‌మాట్లాడుతూ భారతీయ యువ గణిత శాస్త్రజ్ఞులకు రామానుజన్ జీవితం ఆదర్శనీయమన్నారు. ఆయన చూపిన బాటలో పయనించి గణిత శాస్త్రంలో ప్రపంచ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల మరింత అవగాహన కల్పిస్తూ సృజనాత్మక ఆవిష్కరణకు దోహదం చేసే విధంగా కృషి చేస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి పీఎం కిషోర్, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ కె. విజ య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఇతరులకు ఉపయోగపడాలనే ఆలోచన తప్పనిసరి



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** నూరుశాతం ఫలితాలు సాధించాలనే ధ్యేయంతో అటు ప్రభుత్వం, ఇటు ఉపాధ్యాయ సంఘాలు కూడా పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం కోవూరు యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు వారు ప్రత్యేకంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందించిన స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో ఇటువంటి ప్రోత్సాహాలు ఎక్కడా లేవన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు ముందుకు వస్తున్నాయని, దీనిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూటీఎఫ్ శాఖ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ ఇటు విద్యార్థుల్లో కూడా మంచి ఫలితాలు రావాలనే ధ్యేయంతో పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. దీనిని మంచి ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఈ మోడల్ పేపర్ రూపొందించారన్నారు. పదవ తరగతి విద్యార్థులు జీవితంలో పునాది వంటిదని, దీనిని పటిష్టంగా నిర్మించుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నూరుశాతం ఫలితాలు సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. దాతలు ఇచ్చిన ఈ మెటీరియల్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించి వారికి గురుదక్షిణగా ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో సమాజానికి తాము కూడా ఏదైనా చేయాలనే తపన ప్రతి విద్యార్థిలో కలగాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కూడా విద్యాశాఖలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ, మండల అధ్యక్షులు కె. శ్రీనివాస ప్రసాద్, కార్యదర్శి బి. శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయిలు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పీసీ సుబ్బారావు, కోశాధికారి బి. ఉమ మహేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు ఎస్కే ఖాజావలి, కె. భారతి, ఎంఏ సుబ్రహ్మణ్యం, మహిళా కార్యదర్శి విజయమ్మ, ధనుంజయ, తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** గణిత మేధావి అయినా రామానుజన్ ప్రతి విద్యార్థి. ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి తెలిపారు కోవూరులోని పిఆర్ఎన్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారతీయ గణితానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు మేధావి రామానుజన్ అని కొనియాడారు ఈ సందర్భంగా విద్యార్థులకు మాథ్స్ లో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల ముగ్గులతో లెక్కలకు సంబంధించిన చిత్రాలు రూపొందించి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

## గంగపట్నం కాలువలో కారుబోల్తా



**ఇందుకూరుపేట, డిసెంబర్ 22,ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం ఆరవ మైలు యాగర్ల వద్ద సోమవారం వేకువజామున గంగపట్నం కాలువలో కారు బోల్తా పడింది. నెల్లూరు పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మైపాడుబీచ్‌కి వెళ్లి తిరుగు ప్రయా ణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారులో ఉన్న యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ప్రభుత్వ వైద్యశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 22 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, ప్రసాద్ వ్యవహారించారు. హాస్పటల్ సూపరె ండెంట్ డాక్టర్ పద్మజా అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కేకును కట్ చేసి అంద రికి పంచి పెట్టారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధన లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రేమా,శాంతికి ఏసుక్రీస్తు మార్గాలని అన్నారు. అందరికి ఏసయ్య ప్రమను చాటడమే క్రిస్మస్ అని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈక్రిస్మస్ మాసం ప్రతి ఒక్కరి హృదయాలలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు జె వెంకటేశ్వర్లు, నితిన్,యూసప్, అబ్దుల్ సమద్, ప్రమద్,యోగ్య, ప్రత్యూష, సహన, రమ్య, మాళ్విక, వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పేకాట ఆడుతున్న ఐదురికిని కావలి రూరల్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు ఎస్ఐ బాబిబాబు మరియు పోలీస్ సిబ్బందితో కలసి సోమవారం కావలి మండలం, సర్వాయ పాలెం గ్రామ సమీపములో ఖాళీ ప్రదేశంలో కొంత మంది వ్యక్తులు లోపల బయటా పేకాట ఆడుతుండగా వారిపై రైడ్‌చేసి 5మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.16,150 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేశ్వర్‌రావు మాట్లాడారు. ఎక్కడైనా గ్రామాలల పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే తెలియపరచాల్సిందిగా కోరడం జరిగింది.

## పెరమళ్ళపాడులో సొంత నిధులతో మిని మసీదు నిర్మాణం



**చేజర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పెరమళ్ళపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ తలపనేని నరసమ్మ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతిలు నాయుడు తన సొంత నిధులు 1.60 లక్షలతో మిని మసీదు నిర్మించి ప్రారంభించారు.ముస్లీం సోదరుల కోరిక మేరకు వారు నిర్మాణం చేపట్టారు.ముస్లీం సోదరులు తలపనేని జయంతు లునాయుడు కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ముస్లీం నాయకులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**మనుబోలు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహిఐచారు.విద్యార్ధులు వివిధ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. గణిత శాస్త్రవేత్త రామా నుజన్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటు ఈ వేడుకలు నిర్వహించినట్లు ప్రధానో పాధ్యాయులు అమూల్యకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్యామల ,జ్యోతిలక్ష్మీ, అంజయ్య,మల్లికార్జున్,కామేశ్వరీ, ఇందిరమ్మ,కాకి శ్రీనివాసులు, కోటేశ్వరరావు విద్యార్ధులు పాల్గోన్నారు.

## రెడ్‌క్రాస్‌కు హెపటైటీస్ వాక్సిన్ సమకూర్చుతా



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కావలి రెడ్‌క్రాస్‌కు కామెర్లవ్యాధిని నిరోధించే హెపటైటీస్ వ్యాక్సిన్ సమకూర్చుతానని, ఆ వ్యాక్సిన్‌ను సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లో చదువుకునే విద్యార్ధులకు వేయాలని రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమి ఛైర్మెన్ ఆర్డీవిల్సన్ కోరారు. కావలి రెడ్‌క్రాస్‌ను సోమవారం ఆర్‌డి విల్సన్ సందర్శించి అక్కడ నిర్వహించే సేవల ఉరించి రెడ్‌క్రాస్ ప్రతినిధులతో సమీక్షించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మెన్ డాక్టర్ శ్రీహరిరావు ఆహ్వానం మేరకు విజయవాడలోని ఏపి రెడ్‌క్రాస్ ప్రధాన కేంద్రాన్ని సందర్శించానని, ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్‌క్రాస్ ఛైర్మెన్ వైడి రామారావు, వైస్ ఛైర్మెన్ పి.రామచంద్రరాజు కావలి రెడ్‌క్రాస్ సేవలను ప్రశంసించారని అన్నారు. తనవతుగా కావలి రెడ్‌క్రాస్‌కు సహకరిస్తానని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో మాట్లాడి ప్రభుత్వపరంగా కొన్ని సదుపాయాలు అందేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది ఆర్డీ విల్సన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మెన్‌రవిప్రకాష్, వైస్‌ఛైర్మెన కె.హరినారపరెడ్డి, బిజెపి నేతలు కంచర్ల మురళీక్రిష్ణనాయుడు, కుట్టుబోయని బ్రహ్మానందం, అంచిపాకు కమల, మందా కిరణ్‌కుమార్, జలదంకి ఎంపిటిసి కె.మాధవరావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లుంబిని లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి




**చేజర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో లుంబిని విద్యాలయంలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్ధులతో రామానుజన్ ఇష్టమైన 1729 ఆకారంలో విద్యార్ధులను కూర్చోబెట్టి స్మరించుకున్నారు. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## గురువుల ప్రేరణతోనే విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకుంటారు



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** గురువల ప్రేరణతోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్దారించుకుంటారని తానూ గురువుల ప్రభా వంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని విక్రమ సింహపురి యూనివర్శిటి కావలి పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొపెసర్ శ్రీనివాసులు తెలిపారు. కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు మ్యూజిక్‌షో ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిద రకాల వంటకాలు సందర్శకులను ఆకట్టుకుని నోరూరించాయి. కాలేజీ ప్రాంగణమంతా పండగ వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొపెసర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఫుడ ఫెస్టివల్‌ను ప్రారంభించి విద్యార్థులు సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. వంటకాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యం, చక్కని ఆలోచన, సరైన భోజనం మనిషికి శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. ప్రశాంతంగా ఇష్టమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆలోచనా శక్తి పెరిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన కళాశాల యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గాఢనిద్రలో సచివాలయం సిబ్బంది



**విడవలూరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న సచివాలయంలో సిబ్బంది విధినిర్వహణ మరచి గాడనిద్రలో ప్రజలకు దర్శనమిస్తున్నారు. గ్రామ ప్రజలు ఎన్నో సమస్యలపై సచివాలయం చుటూట ప్రదర్శనలు చేయడమే తప్ప పనులు జరగడం లేదని ప్రజలు చర్చించుకొ ంటున్నారు. ఒక పక్క రాష్ట్ర పరిపాలికులు, జిల్లా అధికారులు సభల్లో సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని చెప్పడం జరిగింది. విధుల సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు నిద్రమత్తులో మునిగిపోతున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇటీవల అదనపు డిప్యూటీ ఎంపిడిఓలను కూడా సచివాలయంకు ప్రత్యేకంగా బాధ్యతలు అప్పగించారు. సంబంధిత అధికారులు తనిఖీలు చేయకపోవడం ప్రజల్లో చర్చలు విశ్లేషం.

## ప్రభుత్వ కళాశాలలో గణిత శాస్త్రవేత్త జయంతి వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త :** చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్రవేత్త మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ జ్ఞానేశ్వరీ గణిత అద్యాపకులు సంధాని బాషా పాల్గోని గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్‌ను స్మరించుకున్నారు. అనంతరం గణిత అద్యాపకులు మాట్లాడుతు గణితంలో శ్రీనివాసరామనుజన్ కనుగొన్న 1729 సంఖ్య ఆయనకి ఇష్టమైనదిగా ప్రసిద్ది చెందినదని తెలిపారు. అయన గణిత ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు. విద్యార్దులందరు ఆయనను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని తెలియజేశారు. ఆయన గణితంలో చేసిన అనేక ఫార్ములాస్ చేసిన సేవలు విద్యార్దులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో అద్యాపక,అద్యాపకేతర సిబ్బంది పాల్గోన్నారు.

## విశ్వోదయ పాఠశాలలో గణిత దినోత్సవం



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** శ్రీశ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలోని డాక్టర్ లక్ష్మీ కృష్ణారావు విశ్వదయ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎన్.డి.చౌదరి అధ్యక్షతన సోమవారం జాతీయ గతణి దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాల్గొని మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చి భారతదేశాన్ని గణితవిజ్ఞానంలో ప్రపంచ స్థాయికి తీసకెళ్ళిన గణిత మేదావి శ్రీశ్రీనివాస రామానుజన్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని తాను జీవించినంత కాలం తన జీవితాన్ని గణిత పరిజ్ఞానాభివృద్ధికి అంకితం చేసి, పట్టుదల కృషితో తన జీవితాన్ని అంకితం చేసిన గణిత మేదావి అని కొనియాడారు. ప్రపంచాన్ని గణిత విజ్ఞానంలో భారతదేశం వైపు చేసేలా చేసిన మహనీయుడిని గుర్తించుకుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం పదవ తరగతి 100రోజుల యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం పని తీరును పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. మద్యాహ్న భోజనపథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ చాంఫియన్ రైతులకు క్షేత్ర ప్రదర్శన



**చేజర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త ;** చేజర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలకు సంబందించిన గ్రామ చాంపియన్ రైతులకు సోమవారం క్షేత్ర సందర్శన నిర్వహించారు. బోడిపాడు గ్రామంలో గడ్డం మస్తాన్‌రెడ్డి పొలంలో హార్టి కల్చర్ పంటలైన మామిడి, సపోటా వంటి పంటల మద్యలో వినూత్నంగా అంతర పంటలుగా మినము, పెసర, అలసంద, పంటలు వేసి వాటి ద్వారా అధిక ఆదాయం పొందే ఈ రైతు అనుభవాలను మండల చాంఫియన్ రైతులకు వివరించారు. అలాగే మండలంలోని ప్రతి రైతు మెట్ట పంటలు పండించడం ద్వారా తక్కువ పెట్టుబడతో అధిక ఆదాయం పొందవచ్చునని మండల వ్యవసాయాధికారిణి హిమబిందు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాంపియన్ రైతులు ఎన్‌వి కండ్రి జి రామ్‌ప్రసాద్‌రెడ్డి,చేజర్ల పంగ పుల్లారెడ్డి, కాకి వాయి వి.వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళపాడు కామేశ్వరబాబు, మండల వ్యవసాయాధికారి హిమబిందు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గోన్నారు.

## అన్యాక్రాంతమైన దేవుడు భూములు బయటకు తీయాలి

**– దేవాదాయ శాఖ భూమి అయితే రికార్డు చూపాలి – మిట్టపాల్యెం గ్రామస్తులు**



**ముత్తుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** అన్యాక్రాంతమైన దేవుడు భూములను బయటకు తీసి, దేవాదాయ శాఖ భూమి అయితే రికార్డు చూపాలని మిట్టపాల్యెం గ్రామస్తులు డిమాండ్ చే సారు. సోమవారం దొరువుపాల్యెం పంచాయి తీలోని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపాల్యెం గ్రామానికి చెందిన, సుమన్, దారా విజయమ్మలు మాట్లాడుతూ ఇటీవల దువ్వూరు విశ్వ మోహన్ రెడ్డి కుటుంబానికి వారసత్వంగా వచ్చిన 7 ఎకరాలు 12 సెంట్లు భూమిని అమ్ముకుంటే దేవాదాయ శాఖ భూములు అమ్మేసినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్త వం అన్నారు. సర్వే నెంబర్ 451లో 3 ఎకరాలు, 56 సెంట్లు మాత్రమే వుంది. అదికూడా వారి తాతల కాలం నాటిది. దేవాదాయ శాఖకు చెందినది కాదన్నారు. చెన్నకేశవస్వామి ఆలయం భూమి 283లో 2.20 ఎకరాలు భూమిని అమ్మేశారు. దీన్ని ఎవరు అమ్మారో తెలియాల్సి వుంది. అలాగే 518లో 5 ఎకరాలు ఎవరు ఆక్రమించారని, ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఈ భూమి ఎక్కడ ఉంది అని, ఒక మంచి నాయకునిపై దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. సర్వే నెంబర్ 762లో 11.22 ఎకరాలు హైస్కూల్ స్థలం, అందులో 4 ఎకరాలు ఎవరు ఆక్రమించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంతో మంచి పేరున్న మా నేతపై తప్పుడు ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో దారా విజయమ్మ, తీపలపూడి సుమన్, నెల్లిపూడి ప్రసాద్, శ్రీధర్, వెంకయ్య, ఏడుకొండలు, దర్గాల్, రవిచంద్ర తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో క్రిస్టమస్ వేడుకలు



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండలంలోని కామాక్షి నగర్‌లో ఉన్న చర్చిలో కరుణామయుడు, శాంతి దూత యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అవర్ లేడీ ఆఫ్ ఫాతిమా మాత చర్చిలో జరిగిన ఈ వేడుకలకు బిషప్ డాక్టర్‌డి. ప్రకాశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ డి. ప్రకాశం భక్తులకు క్రిస్మస్ సందేశాన్ని అందిస్తూ, క్రైస్తవ జీవన విలువలు, ప్రేమ, సేవ, ఐక్యతను జీవితంలో అమలు చేయాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం చర్చిలో పునరుద్ధరించబడిన ప్రెస్బిటరీ పాద్రి నివాస భవనాన్ని బిషప్ ఆశీర్వదించి ప్రారంభించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంథోనీ దాస్ బిషప్‌తో పాటు ఫాదర్ దేవా సహాయం పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్నారులు యేసుక్రీస్తు జననం, క్రిస్మస్ సందేశాన్ని ప్రతిబింబించే గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వాటిని బిషప్ ఆసక్తిగా వీక్షించి చిన్నారులను అభినందిస్తూ ప్రోత్సహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు



**అల్లూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీచైతన్య ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ నార్త్ మోపూరులో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు సాంటా క్లాజ్ దేవదూతల వేషాదారణలో పాల్గొని వేడుక లను మరింత శోభను చేకూర్చారు. క్రిస్మస్ సందేశాన్ని చాటిచెప్పే ప్రదర్శనలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్, డైరెకటర్ ఖాజా రహమతుల్లా పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక ఐక్యతతో పాటు నైతిక విలువలు పెంపొందించడంలో ఇటువంటి పండుగ నిర్వహణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఎంపీడీవోకు వినతిపత్రం



**ఇందుకూరుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని కొమరిక గ్రామంలో కాలవ మూల కాలువ నుండి లింగా రెడ్డి దిబ్బ వరకు రోడ్డు మరమ్మ త్తులు చేపట్టాలని బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసు లురెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో నాగేంద్ర బాబుని కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు ద్వారా 120 ఎకరాల రైతులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతలమయమైందని అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, వెంకట రమణయ్య, నెల్లూరు శ్రీనివాసులు, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని దంపూరు పంచాయితీ గోల్కొండతోపు పరిధిలో పూనమల్లి దేవసేనమ్మ భూమిని 30సంవత్సరాల నుంచి కౌలుకు చేస్తూ 15సంవత్సరాల క్రితం 33/ఎ, 40సర్వేనెంబర్‌లో ఉన్న ఆమె రెండు ఎకరాల భూమిని సర్వే చేయించి రిజిస్ట్రేషన్ తదుపరి కొనుగోలు చేసి అప్పటి నుండి సాగుచేసుకొంటున్నామని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో జిల్లాకలెక్టర్‌కు పఠాన్ అన్వర్ కుటుంబ సభ్యులు కలసి వినతిపత్రం అందజేసి సమస్యను తెలుపుకొన్నారు. పచ్చని పొలంలో గడ్డి మందు కొట్టించారని తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు.

## ఏఎస్‌పేటలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట ,డిసెంబరు22,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా 3నుంచి 10వ తరగతి వరకు గణితంపై అబ్జెక్టివ్ ఎగ్జామ్ నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అదేవిధంగా 6 నుండి 10వ తరగతి వరకు మొదటి , ద్వితీయస్థానంలో వచ్చిన విద్యార్థులను రెండు గ్రూపులుగా చేసి రామానుజన్ టీం , శకుంతలాదేవి టీమ్‌లతో క్విజ్ కాంపిటీషన్‌నిర్వహించారు. ఆరు రౌండ్లు నిర్వహించి గెలిచిన టీమ్‌కు బహుమతి ప్రదానం చేశారు. హైస్కూల్ విద్యార్థులు గణితంపై రంగవల్లులు వేసి శ్రీనివాసరామానుజన్ గణితానికి చేసిన మ్యాజిక్స్‌ను రంగవల్లుల్లో తీర్చిదిద్దారు.అనంతరం వీరికి బహుమతీ ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండ బిట్రగుంట కు ప్రతి శనివారం ఆర్టీసీ సర్వీసులు నడపండి



**బిట్రగుంట డిసెంబర్ 22 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం కు కావలి, నెల్లూరు నుండి ప్రతి శనివారం ప్రత్యేక ఆర్టిసి సర్వీస్ ను నడపాలని వివిధ ప్రాంతాలనుండివిచ్చేసే భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో ఈ అంశం తెరమీదకు వచ్చిన ప్పటికి ఆచరణలో అమలు కాలేదు. ప్రస్తుతం ప్రతి శనివారం స్వామి దర్శనం కోసం జిల్లా నలుమూలల నుండి 500 మందికి పైగా భక్తులు వస్తున్నారు. వీరు అంతా ముంగమూరు రోడ్ దగ్గర దిగి ఆటోల ద్వారా పుణ్యక్షేత్రం కు చేరుకొంటున్నారు. మరల తిరిగి వెళ్లే సమయంలో ఆటోల ద్వారా హైవే వద్దకు చేరుకొని బస్సుల కోసం నిరీక్షి ంచాల్సి వస్తోంది. కొండబిట్రగుంట రెండో తిరుమల గా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకొనేందుకు, స్వామి వారిని దర్శించేందుకు రవాణా సదుపాయాలు కల్పిస్తే ఈ దేవస్థానం మహిమ, ప్రాముఖ్యత మరింత విస్తృత ప్రచారం కల్పించినట్లు అవుతుంది. ఈ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాల్సి ఉంది

## అంగన్వాడీ కేంద్రంలో పాల్గొన్న సిడిపిఓ

## అంగన్వాడీ లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**కందుకూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని పడమటి మంగలపాలెం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ముందుస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీచరు అనూషా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో కందుకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ఉషారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యతను తెలియచేశారు. ఏసుక్రీస్తు సందేశాలైన దయ, కరుణ, ప్రేమ సహనంల ఆవశ్యకత వివరించారు. చిన్నారులకు మానసిక ప్రజ్ఞాలబ్ది పెంపొంది ంచాలని సిబ్బందికి సూచించారు. చిన్నారులకు పిండివంటలను అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లక్ష్మీదేవి, కార్యకర్త అనూషతో పాటు అపర్ణ, బేబీరూన్సీలు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరంచండి : స్ఫూర్తిరెడ్డి



**కొడవలూరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజల సమస్యల ప్రజావేదిక పరిష్కారం కార్యక్ర మానికి మండల ప్రజలు పాల్గొని తహశీల్దార్ కె.స్పూర్తి ండ్డికి అర్జీలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఐదు అర్జీలు రావడం జరిగింది. పరిశీలించి పరిష్క రిస్తామన్నారు. అలాగే గ్రామాలలో రెవెన్యూ సమ స్యలు ఉంటే వీఆర్‌ఓలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకొని పరిష్కరంచాలని విఆర్‌ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సారంగపాణి, సూపర్‌డింటెంట్ రాంప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ శ్యాంసుందర్,ఆర్ఐ హైమావతి, ఏపీఎం క్రిష్ణవేణి, విద్యాశాఖాధికారిణి వసంతకుమారి పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ గ్రామీణజాతీయ ఉపాధి హామీ చట్టం కొనసాగించండి

**– కలెక్టరేట్ ఎదుట వామపక్ష పార్టీలు డిమాండ్**



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం కొనసాగించండి అని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. తొలుత నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీచట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబి జి రాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి ఉపాధి కల్పనలో దోహదపడుతున్నటువంటి ఈ చట్టాన్ని రద్దు చేయాలని ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నది. జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టంజరుగుతుంది. 2005 ఉపాధి హామీ చట్టం కోసం ఆనాడు 64 మంది వామపక్ష పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో దీనిపైన సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలతో ప్రతిపాదనలతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అయితే నేటి పాలకులు దీని పూర్తిగా రద్దు చేయాలని ఆలోచనతో పేర్లు మార్చడమే కాకఅందుకుఅవసరమైనటువంటి నిధుల కేటాయింపులు కూడా సంవత్స సంవత్సరానికి తగ్గించి వేస్తున్నారని గతంలో కేంద్ర ప్రభుత్వం 90 భరించగా రాష్ట్ర ప్రభుత్వం 10 అమలు జరిగి గ్రామీణ ప్రాంతాల్లోపేదరికనిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదలభూమీఅభివృద్ధిజరిగింది. కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంని నిర్వీర్యం చేయాలని బిజెపి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. పంచాయతీ రాజ్ చట్టాని కివిరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని తొలగించలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నంది పోగు రమణయ్య మధు కార్యవర్గ సభ్యులు సిరాజ్ షాన్వాజ్ సీనియర్ నాయకులు రామరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలామోహన్ ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిల్లాని ఖాన్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయ్ కుమార్ తల్లు సీనయ్య సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు కత్తి శ్రీనివాసులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు రాంబాబులు పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు కూడా పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వం ఈ పథకానికి పేరు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రసన్న పరామర్శలు



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దార్ల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంకు గురై శస్త్ర చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు సోమవారం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా రైతు సంఘం నాయకుడు శివుని నరసింహులురెడ్డి, కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, సీనియర్ వైసీపీ నాయకులు గండవరపు వసంత్‌కుమార్‌రెడ్డి, యరటపల్లి మీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**బుచ్చి డిసెంబర్ 22 ప్రభాతవార్త** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ విద్యార్థులు గణిత చిహ్నాలతో ప్రదర్శన నిర్వహించారు. 22/7 , కూడిక,తీసివేత ,గుణాకారం, బాగాహారం, గుర్తులతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గత పదిరోజుల నుండి పజిల్స్, క్విజ్ (ప్రహేళిక),మ్యాథ్స్, టాలెంట్, టెస్టు నిర్వహించిన గణిత ఉపాధ్యాయులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు.

## వెంకటేశ్వరరావుని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కావలి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసులు బావ బండిరెడ్డి వెంకటేశ్వరరావు ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని కావలి పట్టణం, వేలమూరి వారివీధి లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకొంటున్నందున విషయం తెలుసుకొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆసుపత్రిలో ఉన్నప్పుడు డాక్టర్లతో మాట్లాడి సహకారం అందించిన ఎమ్మెల్యేకి వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిపిఎస్‌ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త** : కావలి పట్టణంలో అతిపెద్ద బెజవాడ పుల్లయ్య(బిపిఎస్) ఐస్‌క్రీమ్, స్వీట్స్, బేకరి నూతన భవనాన్ని సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటిని బిపిఎస్ అధినతే బెజవాడ ప్రకాష్‌రావు, శకుంతలమ్మ దంపతులు ఘనస్వాగతం పలికి పూలబొకే అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వ్యాపారం మరెంతో దినదినాభివృద్ధి చెంది బిపిఎస్ మరింత ప్రగతి సాధించాలని అకాంక్షించారు. కావలి ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను అందిస్తున్న బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు దంపతులను అభినందించడం జరిగిందన్నారు. కావలి పట్టణ ప్రజలకు క్వాలిటీ ఐటమ్స్ స్వీట్స్ బేకరీని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, బెజవాడ శ్రీకాంత్ పులగం రామారావు, పులగం ప్రసాదరావు, పులగం మోహన్‌రావు, కూటమి పార్టీల నాయకులు కావలి పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓవెల్‌మినర్వా పాఠశాల నందు ఘనంగా గణిత దినోత్సవం



**కావలి,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కావలి రాజవీధిలో ఉన్న ఓవెల్ మినర్వ పాఠశాల నందు ప్రపంచం ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞులు శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. గణితంలో ఆయన కనుగొన్న అనేక ఫార్ములాలు తీయిరీలు గురించి గుర్తు చేసుకొని ఆయనను కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వి.సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మానవుని జీవితం గణితంతో ముడిపడిందని గణితం లేనిదే మానవుని మనుగడ లేదని గణితంలో అనేక ఆవిష్కరణలు చేసిన మహనీయుడు శ్రీశ్రీనివాస రామానుజన్ అని ఆ మహనీయుడిని గుర్తుచేసుకోవడం గర్వంగా ఉందని తెలిపారు.ఓవెల్ విద్యాసంస్థల సీఎండి.వేణు, సీఈఓ ప్రమీల, జిఎం మహదేవ్, ఈడి బాలు, వైస్ ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ పరీక్షలలో గుండె మడకల విద్యార్థులు విజయం



**వింజమూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త** జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా కావలిలో నిర్వహించిన డివిజనల్ స్థాయి గణిత పరీక్షలలో గుండె మడకల విద్యార్థులు విజయం సాధించారని ప్రధానోపాధ్యాయులు కే.కనకారావు పేర్కొన్నారు. సోమ వారం విజయం సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రధానోపాధ్యాయులు పి.కనకా రావు మాట్లాడుతూ గణిత ప్రతిభా పరీక్షలకు కావలి డివిజన్ స్థాయిలో 12 మండలాలకు చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారని వారిలో తమ పాఠశాలకు చెందిన రిత్విక్ చరణ్ మొదటి స్థానం అలాగే గౌతమ్ సిద్దార్ధ నాలుగో స్థానం సాధించారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలుస్తూ పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తెస్తున్నారన్నారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో స్టడీ క్లాసులు నిర్వహించి పోటీ పరీక్షలలో పాల్గొనే విధంగా బోధన చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించిన గణిత ఉపాధ్యాయుడు వి.శివ కోటారెడ్డి, ఎన్.శ్రీనివా సులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండా దంపతులకు సన్మానం



**వింజమూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త** వింజమూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీ వెంకటేశ్వరస్వామి ట్రస్టు బోర్డు మెంబర్ కొండా వెంకట ప్రసాద్ సతీమణి ఉషా దంపతులను ఘనంగా సన్మానించారు. శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం సత్రం వారు షిర్డీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ గౌరవ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ట్రస్టు బోర్డు సభ్యుల చేతుల మీదుగా కొండా దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా వింజమూరు పట్టణానికి చెందిన పలువురు మాట్లాడుతూ సేవా దృక్పథం కలిగిన కొండా వెంకట ప్రసాద్ దంపతులకు ఇలాంటి గౌరవ సత్కారం చేయడం అభినందనీయమని ఆయన సేవలను కొనియాడారు.

## పల్స్ పోలియో రెండు రోజుల్లో 97.63 శాతం పూర్తి



**నెల్లూరుడిసెంబర్ 22ప్రభాతవార్త-వైద్యం** నెల్లూ రు జిల్లా వ్యాప్తంగా రెండు రోజులు పాటు అధికార యంత్రాంగం వివిధ శాఖల సమన్వయంతో పల్స్ పోలియోకార్యక్రమాన్నిఆది, సోమ వారాలు విజయ వంతంగానిర్వహించారు.ఇక మిగిలింది మంగళవారం ఒక్కరోజు మాత్రమే నిండు జీవితానికి రెండు చు క్కలు అనే నినాదంతో వైద్య ఆరోగ్యశాఖ ర్యాలీలు, సభలు,సమా వేశాలతో ప్రజలను చైతన్యం చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అందించిన సమాచారం మేరకు , ఇప్పటికే పల్స్ పోలియో కార్యక్రమలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలువేసే కార్యక్రమం 97 .63 !! పూర్తికాగా, మిగిలిన ఒక్క రోజులో 100 చేరుకునేందుకు అధికార యం త్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మిగిలిన ఒక్కరోజులో అంగన్వాడి ,ఆశా కార్యకర్తలు మిగిలిన సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని 100!! పూర్తిచేసేలా కృషి చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ వి . సుజాత విజ్ఞప్తి చేశారు . నెల్లూరు జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ సహకరించాలని ఆమె కోరారు

## ఫ్యాషన్‌లో నూతన ట్రెండ్‌ను సృష్టిస్తున్న బ్లెండర్‌ప్రైడ్ ఫ్యాషన్‌టూర్

**నెల్లూరు,డిసెంబరు22 ప్రభాతవార్త-విద్య** ఫ్యాషన్ ప్రపంచంలో తాము ప్రారంభించిన ట్రెండ్ ప్రజలనుండి విశేష ఆదరణ లభిస్తు నూతన చరిత్రను సృష్టిస్తూ ముందుకు సాగుతుందని ఫెర్నాడ్ రికార్డ్ ఇండియా సిఎంఓ దేబాశ్రీ దాస్‌గుప్తాపేర్కొన్నారు. సోమవారం నగరంలో వేలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఫ్యాషన్, సంస్కృతికలను జోడించటంలో తాము ఎల్లప్పుడూ ప్రథమ వరుసలో ఉంటామన్నారు. ఈ ఎడిషన్ యొక్క అంతియ అధ్యాయాన్ని కలకత్తాలో నూతన రీతిలో నిర్వహించామన్ని, ప్రజల నుండి విశేష ఆదరణ లబిఇంచిందన్నారు. డిజైనర్ అనామిక ఖన్నా మాట్లాడుతు ప్యాషన్ డిజైన్స్ కౌన్సిల్ ఆఫ్ఇండియా సహకారంతో ఈ ప్రదర్శన విజయవంతంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. హుగ్లీనదిలో నిర్వహించటం ఓ మదుర అనుభూతిని కలిగిస్తుందన్నారు. బ్లెండర్‌ప్రైడ్ టూర్‌కోసం ఆదునిక ప్రపంచం నుండి అనేక పాఠాలను నేర్చుకుని నూతన వస్త్రాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు.వారసత్వంగా వస్తున్న ఈ విజ్ఞానాన్ని ప్రజలు ఆదరించటం మిక్కిలి సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. టూర్‌కు ప్రదా న్ల ఆకర్షనగా నిలిచిన ఇషాన్ ఖట్టర్ మాట్లాడుతు కళానైపున్యాన్ని సాంప్రదాయ బద్దంగా తయారు చేయటం ద్వారా ఇంతటి విజయాలనుసాధించగలిగామన్నారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు గ్రూపు మహిళ సభ్యులపై దౌర్జన్యం...!

- గ్రూప్ సభ్యులను బెదిరించి లక్షలు నగదును వసూలు చేస్తున్న మెప్మా ఆర్పీలు, వారి అనుచరులపై చర్యలు తీసుకోండి
- మంత్రి ఇలాకలో ఈ అవినీతికి అంతం ఏది..?- ఎస్సీ,ఎస్టీ అమాయక ప్రజలే ఆర్పీలు,సి.ఓలకు టార్గెట్
- విజిలెన్స్ ఎంక్వయిరీ జరపాలి: జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా మహిళలకు చేయూతనివ్వాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి దశలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సంస్కరణలతో మహిళల సాధికారత కోసం వారి అభివృద్ధి లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన చేయుటలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సారథ్యంలో ప్రతి గ్రూపు మహిళ సభ్యులకు లక్ష నుంచి రెండు లక్షల రూపాయలతో చిన్న తరహా వ్యాపారాలు చేపట్టే దిశగా ప్రతిపాదనలు పంపడమైనదని సోమవారం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు ఐఏఎస్‌కి మెప్మా మాటున జరుగుతున్న అవినీతిపై వినతి పత్రం అందజేసిన జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు.ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా మెప్మా పరిధిలో ఉన్న పొదుపు గ్రూప్ సభ్యులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే కొంతమంది సి.ఓ లు, ఆర్పీలతో కలిసి ఎస్సీ, ఎస్టీ అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని మీరు పొదుపులో చేరితే 10,000 వస్తుందని మై మాటలు చెప్పి వారే స్వయంగా పాన్ కార్డులు సృష్టించి బ్యాంక్ ఖాతాలు తెరచి బ్యాంకర్స్ తో కొమ్మక్కై జిల్లా అధికారి, సి.ఓ లు ఎన్‌ఓసీలు ఇచ్చి కొత్త గ్రూపు ఏర్పాటు చేసి గ్రూప్ లీడర్ తో కలిసి గ్రూప్ కి 20 లక్షల లెక్కన వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుంది. ఇదంతా కూడా ఒక క్రమంలో పక్క రికార్డుతో పొదుపు రుణాలు మంజూరు కాపడతాయి. ఇక్కడ కనిపించని మరో కోణంలో ఆర్పీలు మరియు వారి అనుచరులు కలిసి ఎవరైతే పొదుపు మెయిన్ లీడర్ ఉంటుందో వారితో కలిసి ఒక్కో సభ్యురాలికి 2 లక్షల రూపాయల లెక్కన బ్యాంకులో డ్రా చేయించి బ్యాంకు నుంచి బయటకు వచ్చిన మరుక్షణమే వారి వద్ద 2 లక్షల రూపాయలు బలవంతంగా బెదిరించి వసూలు చేసి లక్షకు పదివేల రూపాయలు లెక్కన కమిషన్ ఇచ్చి మిగతాది అధికారులకు, బ్యాంకర్స్‌కు లంచాలు ఇవ్వాలని తెలుపుతారు. ఈ ప్రాసెస్‌కి ఎలాంటి ఆధారాలు ప్రజలకు గాని ప్రభుత్వాలకు గాని కనిపించకుండా చేయడం ఆర్పీలు, సి.ఓలు యొక్క నైపుణ్యత. ఈ ఆర్థిక సంవత్సరంలో మెప్మా పరిధిలో జిల్లా వ్యాప్తంగా ఎంతమంది కొత్త పొదుపు గ్రూపు సభ్యులు లోన్లు పొందినారు వారందరూ వివరాలతో విజిలెన్స్ ఎంక్వైరీ నిర్వహిస్తే పూర్తి విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఒక పొదుపు గ్రూపుకి 20 లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేస్తున్న బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఫీల్డ్ పైకి వెళ్లి గ్రూప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసివారు చేయబోయే వ్యాపారాల గురించి చర్చించిన తర్వాత సభ్యులకు రుణాలు మంజూరు చేయాలి. మున్సిపల్ శాఖ మంత్రి ఇలాకలో అమాయక మహిళలైన ఎస్సీ,ఎస్టీలను టార్గెట్ చేసుకొని కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కొప్పాల రఘు కోరారు.

## సద్గురు సిల్వర్‌ఓక్స్‌లో ఘనంగా జాతీయ గణితదినోత్సవ వేడుకలు



**నెల్లూరు,డిసెంబరు22 ప్రభాతవార్త విద్య** నగరంలోని స్థానిక పార్థసారథి నగర్‌లోని శ్రీ సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎంపిపిఎల్ మాధ్యమెటిక్స్-2025 పేరుతో భారీ ప్రధ ర్శనను చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి దు లుగా విక్రమసింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత , మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి పి.ంమేష్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రదర్శనను ప్రారంభించారు.మాట్లాడుతు విద్యార్థులకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే వారికి సంపూర్ణ విజ్ఞానం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకరు చేరుకోవచ్చన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ భహిర్గతం అవుతందని, ఇటువంటి కార్యక్రమా లునిర్వహిస్తున్న విద్యాసంస్థల అధినేతలు అభినందనీయులని కొనియాడారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు వెంకటాద్రి నాయుడు, షణ్ము ఖాచారి లు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సులభతరంగా బోధన చేసేందకు ఇటువంటి ప్రాక్టికల్స్ నిర్వహిచంటం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యక్రమాన్ని నిర్వహించిన అకడమిక్ రిసోర్స్ పర్సన్ సోమిశెట్టి గౌరి, ప్రిన్సిపాల్ సుదాకర్‌రావులను పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రత్యూష, విజయ్, హమీద్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్య పరిష్కరించాలని వినతి



**చేజర్ల డిసెంబర్ 22 ప్రభాతవార్త** చేజర్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మస్తానయ్య కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం కొలపనాయుడు పల్లి గ్రామానికి చెందిన అచ్చాల చెంచు సుబ్బారెడ్డి రెవెన్యూ సమస్య పరిష్కరించా లని వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో గ్రామంలో 30 సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 545లో రెండు ఎకరాల 50 సెం ట్లు అసైన్మెంట్ భూమి కలదు. 2023 సంవత్సరంలో ఫ్రీ హోల్డ్ అయినట్లు అప్పటి కలెక్టర్ పత్రం అందజేశారని తెలియజేశారు. ఇటీవల గ్రామంలో జరిగిన రీ సర్వేలో1.93 సెంట్లు భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ విషయంపై గ్రామ రెవెన్యూ అధికారికి సమస్య పరిష్కరించాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. సుమారు 50 సెంట్లు పైన భూమి కోల్పోవడం జరిగిందన్నారు. ఈ భూమితో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.ఎన్నిసార్లు గ్రామ రెవెన్యూ అధికారికి చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారనివినతిలో తెలియజేశారు. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## క్రమశిక్షణే పోలీస్ జీవితానికి పునాది

### - జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనలే పోలీసు జీవితానికి పునాది వంటివని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల నుండి వచ్చిన 176 మంది కానిస్టేబుల్ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు 9నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ఇది వారి జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టమని పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైనందుకు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీస్ యూనిఫారం అందరికీ ఒకేలా ఉంటుంది, అయితే హోదాలు (రాంకులు) భిన్నంగా ఉంటాయని, పోలీస్ చిహ్నం (లోగో) మాత్రం అందరికీ ఒకటేనన్నారు. కానిస్టేబుల్ అనేది ప్రజలకు పోలీస్ శాఖతో మొదటి సంప్రదింపు కేంద్రం అని, పోలీస్ శాఖ ప్రతిష్ఠ ఎక్కువగా కానిస్టేబుల్ ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని వివరించారు. కానిస్టేబుల్ విధులు కేవలం నేరాల నిరోధకానికి మాత్రమే పరిమితం కావని, ప్రజల శాంతి భద్రతల నిర్వహణ కూడా ముఖ్యమైన బాధ్యతగా పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత ప్రవర్తన ఎప్పుడూ ప్రజల పరిశీలనలోనే ఉంటుందని, ఒకరి తప్పిదం మొత్తం పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. శిక్షణ పొందుతున్న ట్రెయినీలు క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, ధైర్యం వంటి లక్షణాలను జీవితంలో అలవర్చుకోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెద్ద సవాలుగా మారాయని, సాంకేతికతకు అనుగుణంగా శిక్షణ పొందాలని సూచించారు. శిక్షణార్థుల కోసం అత్యాధునిక కంప్యూటర్, సైబర్ ల్యాబ్‌లు, మెడికల్ సెంటర్‌తో పాటు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రైనీ కానిస్టేబుళ్ల సమస్యలు, సూచనల కోసం సజెషన్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణలో ఏ అంశం అర్థం కాకపోతే అధికారులను అడిగి తెలుసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కుటుంబ సహకారం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదనపు ఎస్పీ అడ్మిన్ (ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్) సిహెచ్.సౌజన్య మాట్లాడుతూ శిక్షణలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు గిరిధర్, శ్రీనివాసరావు, వేణుగోపాల్, ఎఆర్ డిఎస్పి చంద్రమోహన్, హోం గార్డ్స్ డిఎస్పి ఎన్‌వి రమణ, ఏఓ చంద్రమౌళి, సంబంధిత పోలీస్ అధికారులు, ట్రైనింగ్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ నాయుడుని కలిసిన రాష్ట్ర చైర్మన్ విల్సన్



**కావలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు ని రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీల చైర్మన్ ఆర్.డి విల్సన్ (శరత్ చంద్ర) సోమవారం కావలి పట్టణంలోని ఆయన గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్శాలువాళ్లతో ఘనంగా సత్కరించడం జరిగింది. మరల డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు ఆర్.డి విల్సన్‌ను ఘనంగా సత్కా రించడం జరిగింది. ఇటీవల డాక్టర్ ప్రభాకర్ నాయుడు అనారోగ్యానికి గురికావడంతో ఆయన యోగ క్షేమా లను ఆర్.డి విల్సన్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, జిల్లా టెలికం అడ్వర్సరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ బిజెపి అధ్యక్షులు మంద కిరణ్ కుమార్, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు జాతీయ స్థాయి NQAS గుర్తింపు : జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్, బాహ్య మూల్యాంకనంలో నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 84.29 శాతం స్కోర్‌తో ఎన్‌క్యూఏఎస్ నాణ్యత ధ్రువీకరణ పొందినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూల్యాంకనం ద్వారా ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సి బృందం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, రోగి సంతృప్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎన్‌క్యూఏఎస్ గుర్తింపును ప్రకటించినట్టు చెప్పారు. ఈ ప్రత్యేక గుర్తింపును సాధించిన వైద్యారోగ్య శాఖ వైద్యులు, అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను సాధించడం ద్వారా ప్రజారోగ్య వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని, రాష్ట్రంలో ఆరోగ్య సేవల బలోపేతానికి ఇది దోహదపడుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, వైద్య సేవల్లో రోగులు సంతృప్తి చెందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## నేటి నుంచి కరెంటోళ్ల జనబాట



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :** ఏపీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 8నుంచి 10 గంటల వరకు కోవూరు మండలం లోని గంగవరం, గుమ్మలదిబ్బ, చెర్లోపాలెం గ్రామాల్లో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ జనబాట కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సంబంధిత సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే స్వయంగా వాటిని పరిశీలించి అక్కడికక్కడే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఈ జనబాట ముఖ్య ఉద్దేశం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, విద్యుత్ సమస్యలను గుర్తించివాటిని తక్షణమే పరిష్కారం చేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఈ జనబాట కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నల్లపరెడ్డి నివాసానికి జేసీ ప్రభాకర్‌రెడ్డి



**కోవూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త :**మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం నెల్లూరులోని నల్లపరెడ్డి నివాసానికి చేరుకుని తన అత్తగారైన నలపరెడ్డి శ్రీలక్ష్మమ్మ, మాజీ మంత్రి ప్రసన్న కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కుటుంబ విషయాలను ప్రత్యేకంగా చర్చించుకున్నారు.

## మహిళపై దాడి యత్నం

### నిందితుడు పరారీ దర్యాప్తు చేపట్టిన కోవూరు పోలీసులు

**కోవూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త..** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వారధి సెంటర్‌లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఓ మహిళపై అఘాయిత్యానికి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. బాధితురాలు లావణ్యగా గుర్తించారు.బంధువుల వద్ద పని చేస్తున్న అశోక్ అనే వ్యక్తి, మహిళను నీళ్ల తెమ్మని చెప్పి ఆమె ఇంట్లోకి వెళ్లినట్లు సమాచారం. అనంతరం వెనుక నుంచి వెళ్లి ఆమె గొంతు పట్టుకొని అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో లావణ్య గట్టిగా అరవడంతో నిందితుడు అశోక్ అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఈ ఘటన సమయంలో మహిళ భర్త స్వామి మాల వేసుకొని శబరిమల యాత్రకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని పరిస్థితి నెలకొన్నట్లు బాధితురాలు తెలిపింది. ఘటనలో ఎలాంటి అఘాయిత్యం గానీ, దొంగతనం గానీ జరగలేదని పోలీసులు స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే కోవూరు ఎస్సై ముత్యాలరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.

## చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

### - జిల్లా యస్‌పి. డా.అజిత వేజెండ్ల



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి అక్కడికక్కడే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో బాధితులను మాట్లాడించి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు. ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆమె ఆదేసించారు. పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 143 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. సంగంకి చెందిన మహిళను, గుర్తు తెలియని వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన యొక్క వ్యక్తిగత పోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా పంపించి వేధిస్తున్నాడని, పలు రకాల అకౌంట్లో నుంచి తనకూ, తనతో పాటు తన సన్నిహితులకు కూడా తన యొక్క వ్యక్తిగత అసభ్యకర ఫోటోలు, వీడియోలు పంపిస్తున్నాడని, మానసికంగా వేధిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. చేజర్లకి చెందిన మహిళను, అదే మండలానికి చెందిన రిషి అనే వ్యక్తి ఫోన్‌లో పరిచయమై సన్నిహితంగా ఉండి, వ్యక్తిగత ఫోటోలు తీసుకొని, తన కోరికలు తీర్చాలని, లేదంటే సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. దుత్తలూరుకి చెందిన వ్యక్తిని, ఆత్మకూరుకి చెందిన శశి రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 7 లక్షలు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, అదే విధంగా ఆత్మకూరుకు చెందిన వ్యక్తిని, కడపకు చెందిన పోలు కొండారెడ్డి అనే వ్యక్తి, ఒకటిన్నర లక్ష నగదు తీసుకొని బెంగళూరులో సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. వెంకటాచలంకి చెందిన వృద్ధ దంపతులను, కుమారుడు సునీల్ రెడ్డి తన కోడలితో కలిసి తిండి పెట్టకుండా, హాస్పిటల్లో చూపించకుండా ఆస్తి కోసందౌర్జన్యం చేస్తున్నారని, జీవనోపాధి కోసం ఇచ్చినటువంటి పొలాన్ని కూడా దున్నుకుంటున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్బంగా యస్.పి. హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పిసిఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్బి సీఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొహిబిటెడ్ లిస్టు నుంచి సర్వే నెంబర్ తొలగించండి

### - తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ కలెక్టర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త** 34 డివిజన్లో దాదాపు 1200 కుటుంబాలకు సంబంధించిన 1933 సర్వే నెంబర్‌కు సంబంధించిన భూమి 2014 తర్వాత రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కరా వేదికలో 1933 సర్వే నెంబర్ రిజిస్ట్రేషన్‌కి అనుమతించాలని కలెక్టర్‌ని కలిసి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ వినతి పత్రం సమర్పించారు. అనేక ఇబ్బందులకు గురవుతున్న 34 డివిజన్ నివాసులు పై విషయం పై రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా శ్రీధర్ రెడ్డి తన లెటర్ పై కలెక్టర్‌కి 1933 సర్వే నెంబర్‌లో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ అయ్యే వి ధంగా చూడాలని అలాగే అనేక మంది 1933 సర్వే నంబర్లు ఉన్న నివాసులు అందరూ నిరుపేదలు కావ డంతో వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు చేయాలన్న ఉన్నత చదువులు చదివించాలన్న నూతన గృహాలు కట్టుకోవాలని వ్యాపార నిమిత్తం రుణాలు తీసుకోవాలన్న రానటువంటి పరిస్థితి ఉంది కాబట్టి జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లెటర్ పై కలెక్టర్‌కి పంపడంతో స్థానిక ప్రజలచే జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఈ యొక్క సమస్యపై వివరించడం జరిగినది పై కార్యక్రమంలో 34 డివిజన్ ప్రగతి నగర్ ఏ బ్లాక్ బి బ్లాక్ కి సంబంధించిన స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతితో పండే పంటలు ఆరోగ్యం

**కొడవలూరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలు తినడం ప్రతి ఒక్కరికి మంచిది దాంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి, డిపిఎం రవిచంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు, రైతుల వద్ద నుంచి నేరుగా వినియోగదారులకు అమ్మకాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ మల్లికార్జున్, తేజశ్వర్‌రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ జి.కవితరాణి, ఐసిఆర్పీలు పి.అనూష, షేక్ ఖాసీంబి, రవీంద్ర, కాళీదేవి కుమార్, శ్రావణి, అర్చన పాల్గొన్నారు.